SQL STAR EYES ONLINE EDUCATION BUSINESS

Hyderabad based SQL Star International Ltd., is eyeing online education business as its next growth opportunity. SQL Star is attempting to make a full-fledged entry into the online education space by providing supplementary IT Education to students of IT at the university level. “This is with a specific focus on making a student's transition from education to employment a smooth and seamless one” disclosed Mr. N.R.Ganti, CMD of SQL Star.

Online education is gaining ground gradually but surely in the overall education space in India…

…. The company plans to fund its expansions through issue FCCBs & ADRs to the tune of Rs. 50 Crore (Approximately $ 12 Million) Action on this front will commence immediately upon receipt of approval from the Reserve Bank of India.

The company's revenue for the previous year was Rs. 70.74 Crore and is expected to gross over Rs.100 crore this year (2007-08). The performance for Q1 of this year was Rs. 25 crore of which Rs.1.59 Crore was the net profit.

*Eenadu(Telugu) 24th September 2007, Hyderabad, India – Translation of extract of the news item below*

# ఆన్‌లైన్ విద్యపై 'ఎస్‌క్యూఎల్' కన్ను

## విస్తరణకు రూ.50 కోట్ల సమీకరణ

ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విభాగంలో విస్తృత అవకాశాలు ఉన్నందువల్ల హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఐటీ కంపెనీ ఎస్‌క్యూఎల్ స్టార్ ఇంటర్నేషనల్ ఆ విభాగంపై తానూ కన్నేసింది. ఇంటర్‌నెట్ ఆధారిత విద్యాబోధన రంగంలో పూర్తిస్థాయిలో ప్రవేశించేందుకు, విద్యార్థులకు నాణ్యమైన బోధన ప్రణాళికతో కోర్సులు అందించేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఎస్‌క్యూఎల్ స్టార్ సీఎండీ ఎన్.ఆర్. గంటి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. మొత్తం బోధనా విభాగంలో దేశీయంగా 'ఆన్‌లైన్ ఎడ్యుకేషన్' వాటా పెరుగుతోందని 'నాస్కామ్' అంచనాలను బట్టి స్పష్టం అవుతోందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నామని తెలిపారు.

### కొత్త కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు

ఎస్‌క్యూఎల్ స్టార్, నాలెడ్జి సేవలు/ లెర్నింగ్ మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్, ఇ-గవర్నెన్స్ విభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. నాలుగు మహా నగరాలు సహా దేశ వ్యాప్తంగా మొత్తం 8 శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. మరో నాలుగైదు కేంద్రాలను ప్రారంభించే సన్నాహాల్లో ఉన్నట్లు ఎన్.ఆర్.గంటి చెప్పారు. ఇ-గవర్నెన్స్ విభాగంలో




బిల్ట్-ఓన్-ఆపరేట్ పద్ధతిలో 5 ప్రాజెక్టులకు బిడ్ చేశామని, ఇవి ఒక్కొక్కటీ రూ.100 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులని పేర్కొన్నారు. యూఎస్, ఆస్ట్రేలియా, సింగపూర్, ఇండియాలలో ఎస్‌క్యూఎల్ స్టార్‌కు 110 మంది సిబ్బంది ఉన్నారు. కొద్దికాలం కిందట యూఎస్‌లో ఒక కంపెనీని కొనుగోలు చేసినట్లు, ప్రస్తుతం వ్యూహాత్మక భాగస్వామ్యాల కోసం చూస్తున్నట్లు సీఎండీ వెల్లడించారు.

### ఈ ఏడాది టర్నోవర్ రూ.100 కోట్లు!

కంపెనీ విస్తరణ కార్యకలాపాల కోసం ఎఫ్‌సీసీబీ/ ఏడీఆర్ లను జారీ చేయడం ద్వారా 12 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.50 కోట్లు) సేకరించనున్నారు. రిజర్వ్ బ్యాంకు అనుమతి లభించిన వెంటనే కార్యాచరణకు నడుం కడతారు. గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన టర్నోవర్ రూ.70 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ.25 కోట్ల అమ్మకాలపై రూ.1.59 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. పూర్తి సంవత్సరానికి రూ.100 కోట్ల వరకూ టర్నోవర్ ఆశిస్తున్నట్లు సీఎండీ పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, హైదరాబాద్